నాడు-నేడు పనుల్లో మరమ్మతులకు తొలి ప్రాధాన్యం

విశాలాంధ్ర - విజయనగరం : నాడు - నేడు రెండో దశలో భాగంగా జిల్లాలో చేపట్టిన పనుల్లో మేజర్, మైనర్ మరమ్మతులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ విద్యా, ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదే శించారు. జిల్లా వ్యాప్తంగా పాఠ శాలలు, జూనియర్ కళాశాలలు, కేజీబీ వీలు, అంగన్ వాడీల్లో జరుగుతున్న నాడు - నేడు రెండో దశ పనులపై కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గుర్తించిన 731 పనుల ప్రస్తుత స్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. 211 చోట్ల అదనపు తరగతి భవనాలకు అనుమతులు ఇచ్చినా ఇంకా కొన్ని చోట్ల పనులు ప్రారంభం కాకపోవటంపై కలెక్టర్ విచారం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగశ్వరరెడ్డి పనుల నివేది కను వెల్లడించారు. జిల్లాలో జూని యర్ కళాశాలలు, పాఠశాలలు, అంగన్ వాడీల్లో 731 చోట్ల పనులు చేపట్టామని అవన్నీ అంతిమ దశలో ఉన్నాయని వివరించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ మాట్లాడుతూ నాడు-నేడు రెండో దశ పనుల్లో మరమ్మ తులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు తరగతి భవనాలకు సంబంధించిన పనులను సెప్టెంబర్ 15వ తేదీ లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు. జరుగుతున్న పనుల తాలూక నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో అప్‌డేట్ చేయాలని సూచించారు. విడుదల చేసిన నిధులను సమృద్ధిగా వినియోగించాలని చెప్పారు. ఒకవేళ ఎక్కడైనా అదనపు తరగతి భవనం అవసరం లేకపోతే తదుపరి చర్యల నిమిత్తం డీఈవో ద్వారా తనకు తెలియ జేయాలని కలెక్టర్ సూచించారు. సివిల్ వర్కులు పూర్తి అయిన చోట ఫర్నీచర్ వర్కులు వీలైనంత త్వరగా ప్రారంభించా లన్నారు. పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న కొన్ని సమస్యలను ఎంఈవోలు, ఇంజ నీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసు కుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో బి. లింగేశ్వర రెడ్డి, ఎస్.ఎస్.ఏ. ఈఈ ఎం. శ్రీనివాసకుమార్, ఎంఈవోలు, హెచ్.ఎం.లు, డీఈలు, ఏఈలు, ఐసీడీఎస్ సీడీపీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీకి గిడుగు పేరు పెట్టాలి

విశాలాంధ్ర - జామి : భాషా, సామాజిక సంస్కర్త వ్యావ హారిక భాషో ద్యమ పిడుగు మన గిడుగు పేరుని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పార్వతీ పురం మన్యం జిల్లా లో ఏర్పాటు చేస్తున్న కేంద్ర గిరిజన యూనివర్సిటీకి పెట్టాలని డాక్టర్ పి.వి.జి.రాజు కళావేదిక చైర్మన్ భీశెట్టి బాబ్జి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, గిడుగు జయంతి తో పాటుగా, తెలుగుభాష దినోత్సవాన్ని అట్టాడ బి.ఎన్.ఆర్.ఆశ్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ముందుగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భీశెట్టి మాట్లాడుతూ ఏ సమాజం అభివృద్ధి చెందాలన్న ముందుగా భాషాభివృద్ధి జరగాలని పట్టు పట్టిన గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు, గిరిజన ప్రాంతాల్లో ని సవరులు,దళితులను అంటరానివారిగా భావించే ఆ కాలంలో సవర విద్యార్థులకి తనఇంటిలోనే బోధన చేసారని,సవర గూడేల్లో తిరుగుతూ సవర భాష పై పుస్తకాలు రాయడంతో పాటు 1931లో ఇంగ్లీషులో సవర భాష వ్యాకరణం,1963కి నిఘంటువుని గిడుగు తయారుచేసారని అన్నారు, గిడుగు కృషితోనే పత్రికలు కూడా ప్రజలకు వాడుక భాషలో సమాచారాన్ని అందిస్తున్నాయని అన్నారు. తేనెల తెలుగుకి ఉజ్వల భవిష్యత్తు కల్పించిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులని కొనియాడారు, రైల్వే పోలీసు ఉన్నతాధికారి భాస్కరరావు, సత్యవతి దంపతులతో పాటుగా కుమరాం హైస్కూలు తెలుగు ఉపాధ్యాయులు టి.సత్యనారాయణ, ఎన్.సత్తిబాబు, కె.జి.బి.వి.స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు ఏ.శారదా లను ఘనంగా సన్మానించారు,

విద్యార్థులు క్రీడలు, తెలుగుభాష పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విద్యార్థులు క్రీడలు, మన తెలుగుభాష పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. మండలంలోని ధర్మవరం హైస్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించు కొని ధ్యాన్‌చంద్ చిత్రపటానికి, తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జాతి ద్వారా భాషకు, భాష ద్వారా జాతికి ఒక విశిష్టమైన గౌరవం ఏర్పడుతుందన్నారు. ఒక జాతి పురోగమనం మాతృ భాష వాడకంపై ఆధారపడి ఉంటుందన్నారు. తెలుగును రక్షించి, తెలుగు వెలుగులను ప్రాచుర్యంలోకి తేవడానికి ఎంతోమంది కృషి ఉందని, అందులో ఆద్యులు మన గిడుగు రామ్మూర్తి గారని గుర్తు చేశారు. అలాగే ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో దేశానికి బంగారు పతకాలు సాధించి పెట్టారని స్పష్టం చేశారు. కాగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఇటీవల పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రసంశా పత్రములు అందజేసారు. అలాగే తెలుగుభాషాదినోత్సవం పురస్కరించుకుని రిటైర్డ్ తెలుగు మాస్టారు కె.బాబూరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సన్యాసయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ రమణ, సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, మామిడిపల్లి మాజీ సర్పంచ్ రమణ, నాయకులు జోగారావు మాస్టారు, రేవళ్లపాలెం వెంకటరావు, కె.బాబూరావు మాస్టారు, కిట్టు, అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక గరివిడి,అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మంగళ వారం ఉదయం కాలేజీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు కలిసి సంయుక్తంగా మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి.ఎస్.వకుల గారు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గురజాడ, విజయనగరం నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పోటీతత్వం పెరిగిందని దీనికి అనుగుణంగా కష్టపడి, ఉన్నత స్థానాలకు చేరుకున్న వారికే సమాజంలో గుర్తింపు రాణింపు ఉంటుందని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా ప్రైవేట్ కంపెనీలలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని నిరుద్యోగ యువత వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా డాక్టర్ ఎన్.గోవిందరావు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్,విజయనగరం నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వము అనేక చర్యలు చేపడుతుందన్నారు. ఉపాధి కల్పించేందుకు అన్ని ప్రాంతాలలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాము అన్నారు, తద్వారా ప్రాంతాలవారీగా నిరుద్యోగ సమస్యను తగ్గించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు న్నారన్నారు. పలు పరిశ్రమంలో ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు.అవంతి విద్యాసంస్థల డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరుచుకున్నప్పుడే ఉద్యోగం సాధించడం సులభతరం అవుతుందని తెలిపారు. కాలేజీలో తరచుగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెపుతూ భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కాలేజీ ప్రిన్సి పాల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మౌఖిక పరీక్షలును ఎదుర్కొనేటప్పుడు పూర్తిగా సంసిద్ధులై ఉండాలని వారికున్న ప్రతిభను కనబరచాలని తెలియజేశారు.

ఉన్నత విద్యలపై విద్యార్థులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర - వేపాడ : ప్రతి విద్యార్థి బాల్యం దశ నుండే ఉన్నత విద్య నభ్యసించి తమ బంగారు భవిత పై దృష్టి సారించాలని శృంగవరపుకోట నియోజకవర్గ యువ నేత రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ మంగళవారం ప్రారంభించారు. అలాగే తన సొంత నిధులు లక్షకు పైగా విలువ చేసే 6 బెంచీలు 50 కుర్చీలను గ్రంథాలయానికి అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా విద్యార్థుల్లో పఠనాశక్తి పెంపొందించి, వారిలో విజ్ఞానం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగ పడతాయని, అలాంటి గ్రంథాలయాలకు నా వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు గొంప కృష్ణను దుస్సాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేపాడ,జామి, మండలాల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, లగుడు రవికుమార్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, టిడిపి నాయకులు ఇప్పాక త్రివేణి, సేనాపతి గణేష్, గొర్రిపోటు రమణ, సిహెచ్.జగన్ వై. సూర్యం పాల్గొన్నారు.

సీతంలో జాతీయ క్రీడా దినోత్సవం దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు జిల్లా సెట్విస్ మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బి.రామ్ గోపాల్, సత్యా డిగ్రీ కళాశాల తెలుగు ఆచార్యులు మామిడి వెంకట కృష్ణ మూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బి.రామ్ గోపాల్ మాట్లాడుతూ దేశం గర్వించే హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగా ఆగస్టు 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటామని, విద్యార్థులందరూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని,క్రీడలు శారీరక, మానసిక దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత, తెలుగు భాష విశిష్టత అనే అంశాల పైన వక్తృత్వ పోటీలు, కబడ్డీ, క్రికెట్, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించి, పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి. శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



భోగాపురం : భోగాపురం మండలం ముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గేదెలనర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా వ్యవహారిక భాషా పితామహుడు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి జయంతోత్సవం నిర్వహించారు. ఆయన యొక్క గొప్పతనాన్ని మరియు తెలుగు భాషకు చేసిన సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారుడు ధ్యాన్ చంద్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతి రావు, కె లక్ష్మణరావు, భవాని, అనసూయ, ఎల్ పార్వతి దేవి, మల్లికార్జున రావు, పద్మావతి, సూర్యకాంతం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమ స్యలు పరిష్కారమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం పట్టణం 29వ వార్డులో సుమారు 7.5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంబంగి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా వార్డులో పర్యటించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వార్డులో ప్రజలకు సూచించారు. 2024 లో జరుగు ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించడానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణా రావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, 28వ వార్డు కౌన్సిలర్ పాలవలస ఉమ,పట్టణ జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, వైసీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పైడితల్లమ్మ తల్లికు బూరెలు నివేదన



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లమ్మ వారికి శ్రావణమాసం రెండవ మంగళ వారం సందర్భంగా విశేష పుష్పాలంకరణ చేసి బూరెలు, జిలాబి, కాజా, తదితర తీపి పదార్థాలను నివేదన గా సమ ర్పించారు. సుదూర ప్రాంతాల నుంచి ఉదయం నుండే చదురు, వనం దేవాలయాల వద్దకు భక్తులు విచ్చేశారు. పైడితల్లమ్మ వారికి వేకువ జామునే పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులంతా తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఆలయంలోకి విచ్చేసిన భక్తులకు ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు, అర్చకులు ఏడిద వెంకటరమణ పూజలు నిర్వహించారు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

సతివాడలో లేగ దూడల అందాల పోటీలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : మండలంలోని సతివాడ గ్రామంలో మంగళవారం లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం (డీఎల్డీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను గ్రామ సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఏడాదిలోపు వయసున్న 46 లేగ దూడలు పోటీలో పాల్గొన్నాయి. వాటిలో అంద మైన మూడింటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అలాగే పోటీలకు దూడలను తీసుకొచ్చిన రైతులకు సంఘం తరుపున ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘం కార్యనిర్వహణాధికారి ఎన్ దామోదరరావు మాట్లాడుతూ మేలుజాతి ఆడదూడల పుట్టుకకు లింగనిర్ధారిత వీర్యాన్ని రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సతివాడ, రామతీర్థం పశువైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణపై జిల్లా స్థాయి కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ధాన్యం సేకరణకు గోనె బస్తాలను ముందస్తుగా సిద్ధంచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అక్టోబరు నెలాఖరు నాటికి 25 లక్షల గోనె బస్తాలను సిద్ధంచేయాలని, అన్ని ధాన్యంకొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, సిబ్బంది నియామకం పూర్తి చేయాలని ఆదేశించారు.యాప్ ల వినియోగంలో సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. కూలీలు, రవాణాకు కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఆయన అన్నారు. చెల్లింపుల యాప్ లో నమోదు చేయాల్సిన వాహనాల వివరాలు సేకరించి ముందుగా నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బ్యాంక్ గ్యారంటీ నిర్దేశిత సమయంలో ఇవ్వాలని ఆయన సూచించారు. గత ఏడాది అనుభవాల దృష్ట్యా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మిల్లర్లు, రవాణా, గోనె సంచులు, బ్యాంక్ గ్యారంటీ తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్ మాట్లాడుతూ 2023 - 24 సంవత్సరానికి క్వింటాల్ కు గ్రేడ్ - ఏ రకం రూ.2203, సాధారణ రకంకు రూ.2183 గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. వ్యవసాయ గణాంకాలు ప్రకారం సాధారణ పంట విస్తీర్ణం 174632 ఎకరాలు కాగా 141732 ఎకరాలలో ఊబాలు పూర్తి అయ్యాయని వివరించారు. 18094 ఎకరాలకు ఇ క్రాప్ చేశారని ఆయన చెప్పారు. నవంబరు 15 నాటికి ధాన్యం విక్రయానికి వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు. గత ఏడాది 188 రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇందులో కేటగిరీ - ఏ లో 52, కేటగిరీ - బి 120, కేటగిరీ - సి లో 16 ఉన్నాయని, వీటిని కొనసాగిస్తామని చెప్పారు. సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశామని ఆయన పేర్కొన్నారు. పిఎసిఎస్ ల ద్వారా 41, గిరి వెలుగు ద్వారా 12, జీసిసి ద్వారా 7, వ్యవసాయ మార్కెట్ కమిటీ ల ద్వారా 4, ఎఫ్.పి. ఓ ల ద్వారా 14 నడుపుతున్నట్లు ఆయన చెప్పారు. అన్ని వి.పి.సి లకు పరికరాలు సిద్ధంగా ఉన్నాయని డి.ఎం తెలిపారు. 47 వెయింగ్ బ్రిడ్జిలు, 129 ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్ ఉన్నాయని తెలిపారు.ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. శశికుమార్, జీసిసి డివిజనల్ మేనేజర్లు వి. మహేంద్ర, సంధ్య, జిల్లా సరఫరా అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగు అధికారి ఎల్. అశోక్ కుమార్, మిల్లర్లు, రవాణా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత గిరిజన సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మండలంలోని అడ్డాపుశీల పంచాయతీ, పిన్నింటి రామినాయుడు వలస గ్రామానికి చెందిన పలువురు గిరిజన కుటుంబాలకు చెందిన తోటపల్లి డ్యాం నిర్వాసితులు వారి ఇళ్ల నిర్మాణం సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగినది. ప్రజల దీర్ఘకాలిక సమస్య అయిన ఇళ్ల నిర్మాణం మరియు వాటి బిల్లులు మంజూరు విషయంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి హౌసింగ్ అధికారులను పిలిపించి సమస్యపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి, సంబంధిత నిర్వాసితులు అందరికీ కూడా న్యాయం జరిగేలా ఇప్పటికే ఇల్ల నిర్మాణం చేపట్టిన వారికి, అలానే కొత్తగా ఇళ్ల నిర్మాణం చేసుకో దలుచుకున్న వారికి అందరికీ కూడా ప్రభుత్వం తరఫున తప్పక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. స్వయాన ఎమ్మెల్యే వారందరి పూర్తి వివరాలను తీసుకొని హౌసింగ్ అధికారులకు అందజేసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్హులు అందరికీ కూడా ఇల్లు బిల్లులు మంజూరుతో పాటు కొత్త ఇల్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఈ అర్‌బివి ప్రసాద్ బాబు, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవిన్యూ అధికారి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలి



విశాలాంధ్ర - బెలగాం : విద్యార్థుల్లో రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన ఎంఆర్ నగరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు ఎంత మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు, ఎంత మందిని రక్త హీనతగా గుర్తించడం జరిగిందని సిబ్బందిని ఆరా తీశారు. విద్యార్థుల హీమోగ్లోబిన్ శాతం నమోదు రికార్డులు పరిశీలించి తక్కువగా ఉన్న విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు. వారిలో రక్తహీనత లక్షణాలు ఏ మేరకు ఉంటున్నాయని పరీక్షించారు. అందుకు కారణమైన అంశాలపై ఆరా తీసి తగు సూచనలు చేశారు. ప్రతిరోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు పౌష్టికాహారం బాగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించి రక్తహీనత లక్షణాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. విజయకుమార్, పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎస్. హరికృష్ణ, సూపర్ వైజర్ జయగౌడ్, ఏఎన్ఎం పోలమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తహాశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసిన టీడీపీ నేతలు విజయ్ చంద్ర, జగదీష్

విశాలాంధ్ర - సీతానగరం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇసుక సత్యాగ్రహంలో భాగంగా రెండోరోజు మంగళవారం నాడు నియోజక వర్గంలోని టీడిపి నేతలు పాల్గొని సీతానగరం తహాశీల్దార్ ఎన్వీ రమణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు తగుచర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయ్ చంద్ర ,మాజీ శాసన మండల సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ లు కోరారు.నియోజక వర్గ పరిదిలో ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని కోరుతూ వినతిపత్రంను ఇచ్చినట్లు వారు విలేకరులకు తెలిపారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఏ ఎస్ఐ లంక శ్రీనివాసరావుకు కూడా ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో నియోజక వర్గ నేతలతో పాటు మండల పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడు,గొట్టాపు వెంకట నాయుడు, సాల హరిగోపాల రావు, దామినేని భాను ప్రసాద్ , బుడితి శ్రీనివాసరావు,గారు సబ్బాన శ్రీనివాస రావు ,పార్వతీపురం టిడిపి ప్రెసిడెంట్ దొగ్గ మోహన్, బురాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని గౌరవ పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే అలజంగి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి గౌరవ పూర్వకంగా కలుసుకుని నియోజకవర్గ పరిధిలో గల పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో ఎస్పీ పర్యవేక్షణలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేని పోరాటం చేస్తు జిల్లాను ప్రశాంతంగా ఉంచుతూ నూతనంగా ఏర్పాటు అయిన పార్వతీపురం మన్యం జిల్లా ప్రశాంత వాతావరణముకు నిలియంగా నిలుపుతూ ఇక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకో వడంతో జిల్లాకు మంచి పేరు తీసుకురావడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వెంపలి గరురాజు, ఎక్స్ జెడ్పీటీసీ తెంటు వెంకట అప్పల నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. మంగళవారం పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ బి గౌరీశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పురపాలక సంఘం పరిధిలో నిర్వహించ తలపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది. అలానే అన్ని వార్డులలో కూడా పారిశుధ్య పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పురపాలక యంత్రాంగం వచ్చే సెప్టెంబర్ నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పూర్తి స్థాయిలో అన్ని కాలువలు శుభ్రం చేయడం జరుగుతుందని సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే బదులు ఇస్తూ ఆ దశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పలు సమస్యలు చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు రెవెన్యూ పారిశు ధ్యం ప్రణాళిక విభాగం పరిపాలన విభాగం సిబ్బంది అధికారులు వైస్ చైర్మన్లు, ఫ్లోర్ లీడర్, పలువురు కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని గొటివాడ, రస్త కుంటుబాయి పంచాయితీల పరిధిలోని 6 పాటశాలలో పిల్లలకు యూత్ ఎంపవర్ మెంట్ సర్వీస్ సొసైటీ (యస్ సొసైటీ) అధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేయటం జరిగింది, ఈ పుస్తకాలు జడ్పీ స్కూల్ కురుపాం పూర్వ విద్యార్థి మరియు మాజీ. నేవీ ఉద్యోగి అక్కేన.రవి కిషోర్ జన్మ దినం సందర్భంగా వారి సహకారంతో యస్ సొసైటీ కార్యదర్శి షేక్. గౌస్ పిల్లలకు అందించారు , గొట్టివాడ పాటశాలలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి.తట్టమ్మ, ఎంపీటీసీ కోటేశ్వర రావు, ఎస్ ఎంసి చైర్మన్ తులసి, మాజీ సర్పంచ్ దాలమ్మ , గ్రామ పెద్దలు ధర్మ రావు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి సత్యవతి మరియు సిబ్బంది పాల్గొన్నారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రాథమిక పాటశాలలలో విద్యార్థులకు ప్రభుత్వం నోట్ పుస్తకాలు అందించటం లేదన్నారు దీని వల్ల తల్లి తండ్రుల పైన అదనపు భారం పడుతుంది యస్ సొసైటీ ఆధ్వర్యంలో దాతలు ముందుకొచ్చి సహకరించటం అభినందించదగ్గ విషయమనీ అన్నారు.

ఇసుక మాఫియాను అరికట్టాలి



విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో రాష్ట్ర పిలుపు మేరకు అక్రమ ఇసుక రవాణా ప్రతి మండలాల్లో విత్తవిడిగా జరుగుతుందని టిడిపి రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చింది. మక్కువ మండలంలో తాసిల్దార్ ఆఫీస్ వద్దకు మక్కువ మండల టిడిపి నాయకులు గుల్ల వేణుగోపాలనాయుడు మామిడి ప్రసాద్ నాయుడు టిడిపి పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

నిబంధనలు మేరకు ఓటర్ల తొలగింపు ప్రక్రియ చేపట్టండి

- కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం : ఎన్నికల కమీషన్ నిబంధనలు అనుసరించి ఓటర్ల తొలగింపు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఓటరు పునఃశ్చరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఇంటింటికి ఓటరు నమోదు ప్రక్రియను పట్టణంలోని 32, 38 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల జాబితాను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మృతి చెందిన ఓటర్లు, శాశ్వత వలసలు, డబుల్ ఎంట్రీ ఓటర్లు తొలగింపు విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్ల తొలగింపు ప్రక్రియలో ఫామ్ 13 నోటీస్ జారీ చేయాలని, శాశ్వత వలసల ఓటర్లు, మరణించిన ఓటర్ల పంచనామాను బూత్ స్థాయి అధికారులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. మరణించిన ఓటర్ల ఆధార్ కార్డును నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిబంధనలకు లోబడి పారదర్శకంగా ఓటరు పునశ్చరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిదిలోని బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహాశిల్దార్ ఎన్.శివన్నారాయన, ఉప తహసిల్దార్ వెంకట రమణ, పంచాయితీ రాజ్ పర్యవేక్షకులు చంద్రమౌళి, రెవెన్యూ అధికారి రామ కృష్ణ, బూత్ స్థాయి అధికారులు సంధ్యా, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - పార్వతీపురం : తెలుగు భాషా దినోత్సవం జిల్లాలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గిడుగు వేంకట రామమూర్తి పంతులు చిత్ర పటానికి జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా అధికారులు జ్యోతి ప్రజ్వలనచేసి, పుష్ప మాలాలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాటా డుతూ భాషాశాస్త్రవేత్త, పరిశోధకుడు, గ్రంథపరిష్కర్త, శాసన పరిష్కర్త, పత్రికా రచయిత, ప్రజాస్వామ్య వాది, మానవతావాది గిడుగు వేంకట రామమూర్తి పంతులు అన్నారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం ముదావాహం అన్నారు. గిడుగు వీర్రాజు, వెంగమాంబ పుణ్య దంపతులకు 1863 ఆగస్టు 29న జన్మించారని ఆయన చెప్పారు. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోనికి తీసుకు వచ్చిన మహనీయుడు అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని ప్రశంసించారు. గిడుగు ఉద్యమంవల్ల కొద్దిమందికి పరిమితమైన చదువు వ్యవహారిక భాషలోనికి సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కేవలం భాషొఉద్యమానికే పరిమితం కాకుండా, పర్లాఖిమిడి దగ్గర కొండ ప్రాంతంలో నివసించే "సవరల" కోసం తను సవరభాష నేర్చుకొని, వాచకములు రాసి, నిఘంటువును తయారు చేసి, తన సొంత ధనంతో బడులు పెట్టించి ముప్పై సంవత్సరాలు వారికి విద్యాబోధన చేశారని ఆయన వివరించారు. గిడుగు భాషా ఉద్యమానికి గొడుగు పట్టిన గొప్పవ్యక్తి గురజాడ అని, వీరి బంధం అపూర్వం, అనిర్వచనీయమని చెప్పారు. మాతృ భాష మానవ మనుగడకు కీలకం అన్నారు. మాతృ భాషను విస్మరించరాదని, మాతృ భాష అంటే అమ్మ భాష అన్నారు. అమ్మ భాషతో ఒక విషయంపై స్పష్టమైన పట్టు సాధించవచ్చని, ఇతర భాషలు నేర్చుటకు మంచి బాటలు వేస్తుందని ఆయన పేర్కొన్నారు. మాతృ భాష విస్తృతిని కొనసాగిద్దామని అందుకు ఇంటిలో తెలుగు భాషను మాట్లాడుతూ ఇంటి నుండి ప్రగతి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబం ధాల అధికారి లోచర్ల రమేష్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి. నాయక్, టిపిఎంయు ఎపిడి వై.సత్యం నాయుడు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగు అధికారి ఎల్. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి ఆర్. ఉమామహేశ్వరరావు, పర్యవేక్షకులు శ్రీరామమూర్తి, రవి పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఎం నాయకులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : నిరుద్యోగం, విద్యుత్తు చార్జీలు, నిత్యావసర అధిక ధరలకు వ్యతిరేకంగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4వరకు జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దిల రమణ, నాయకులు పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమాల గోడపత్రికలను ఎస్.కోటలో సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద దోపిడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమయ్యిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతోందని ఆరోపించారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలూ వేసి ఆదాయం రాబట్టాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకి అనుమతి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అత్యుత్సాహంతో అమలు చేస్తున్నారన్నారు. ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా.. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అధిక ధరలను అదుపు చేయాలని, సరసమైన ధరలకు నిత్యవసరాలను అందించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని భారత్ కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్(సీ.పీ.ఎం) దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని, ప్రజలందరూ ఈ పిలుపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెలికాని ముత్యాలు, జి.సత్తిబాబు, డి.ఉమామహేశ్వరరావు, కె. దేవుళ్ళు, కే.వెంకట సత్తి, కనకరాజు, లక్ష్మి పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద వీఆర్ఏల నిరసన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నేడు స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు ఈశ్వరరావు తెలిపారు. ఈనెల 25వ తేదీన వీఆర్ఏల హక్కుల సాధన కోసం శాంతి యుతంగా ధర్నా చేసేందుకు విజయవాడ వెళుతున్న వీఆర్ఏలను అక్రమంగా అరెస్టు చేశారని వీఆర్ఏల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వీఆర్ ఏలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా సమైక్య క్యాంటీన్‌కు స్థల పరిశీలన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో క్యాంటీన్ నడిపేందుకు స్థల పరిశీలనను వెలుగు సిబ్బంది చేశారు.డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో డిఆర్డిఏ కార్యాలయంలో పనిచేస్తున్న ఏపీఎం లు జయమ్మ, జయ కుమార్ వెంకట్ త్రినాధమ్మ తదితరులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఐబి ఏపిఎం జయమ్మ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం పై శిక్షణ నిర్వహణ

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం నియోజక వర్గంలోని టీడీపీ క్రియాశీలక నేతలకు (తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు, ఐటిడిపి సభ్యులు) లయన్స్ కళ్యాణ మండపం నందు "బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కు గ్యారంటీ" అనే కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమంను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. సెప్టెంబర్ నుంచి నిర్వహించనున్న బాబు ష్యూరిటీ- భవిష్యకు గ్యారంటీ కార్యక్రమం గూర్చి నియోజక వర్గం ఇంచార్జి విజయ్ చంద్ర, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి డి. జగదీష్ లు వివరించారు. రానున్న సాధారణ ఎన్నికలలో అంతా కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేసి వైఎస్సార్సీపీను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, టీడీపి నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం,కొల్లి తిరుపతిరావు, దొగ్గ మోహన్, రవికుమార్, పెంకి వేణుగోపాలనాయుడు, నారాయణరావు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి

విశాలాంధ్ర - జామి : మండలంలోని అలమండ గ్రామంలో ఓరైతు రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మరణించిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు అందించిన వివరాల మేరకు అలమండ గ్రామానికి చెందిన శిరికి శ్రీనువాసరావు (55) గ్రామంలో వ్యవసాయం చేస్తూ కుటుంబంతో పాటు జీవిస్తున్నాడు. ఎప్పటిలాగే సోమవారం రాత్రి కళ్లంలో పశువులను కట్టి వస్తానని ఇంటి వద్ద చెప్పి కళ్లంలోకి వెళ్లాడు. రాత్రి ఇంటి శ్రీను రాకపోవడంతో కళ్లంలో పడుకున్నాడేమోనని కుటుంబసభ్యులు భావించారు. మంగళవారం ఉదయం కళ్లంకు ఆనుకుని వున్న అయ్య చెరువులో శ్రీను మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించి వారి సూచన మేరకు మృతదేహాన్ని చెరువులోనుంచి బైటకు తీసారు. మృతునికి భార్య పద్మ, కుమారుడు ఉన్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్‌కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనువాసరావు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు తెలిపారు. రాత్రి సమయంలో బహుర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో జారి పడి ఈత రాకపోవడంతో మృతి చెందిఉంటారని కుమారుడు ఫిర్యాదులో పేర్కొన్నారని పోలీసులు తెలిపారు.

శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మంగళ వారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువజన సర్వీసు మరియు క్రీడల శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామ్ గోపాల్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు కూడా చాలా అవసరం అని క్రీడలతో పాటు విద్యనుఅభ్య సాధించడమేసరైన విధానము అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ల ప్రాంతీయ సంచాలకులువి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో"సైకిల్ "ర్యాలీ 300 మంది విద్యార్థులపైగా క్రీడా స్ఫూర్తినిచ్చే విధంగా పాల్గొన్నారు. వీరితోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు పాఠశాల డీన్లు సత్యనారాయణ. సూర్యచంద్ర. ఐకాన్ ఇంచార్జ్ సాయి కిషోర్, సిబిఐ ఇన్చార్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అండర్-13 బాలికల బ్యాడ్మింటన్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన డాక్టర్ వరలక్ష్మీ స్కూల్ విద్యార్థిని మనస్విని

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఈ నెల 27వ తేదీన విజయనగరంలో జరిగినటువంటి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూలుకి చెందిన 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని లాస్య మనస్విని అండర్-13 బాలికల విభాగంలో సింగిల్సులో రెండో స్థానం, డబుల్స్ లో ప్రథమస్థానంలో నిలిచి సెప్టెంబరు 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఒంగోలులో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనుటకు అర్హత సాధించిందని ప్రిన్సిపాల్ కండివల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, విద్యార్థిని లాస్య మనస్వినిని మంగళవారం ఘనంగా సత్కరించారు. డాక్టర్ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రమేష్, ఫిజికల్ ఉపాధ్యాయుడు జి.రాము, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని లాస్య మనస్విని, ఆమె తల్లితండ్రులను అభినందించారు.

గోటితో కోటి తలంబ్రాలకు శ్రీకారం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీసీతారామస్వామి వారి కల్యాణానికి సమర్పించే గోటితో కోటి తలంబ్రాలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామ వాస్తవ్యులు మద్దాల శివన్నారాయణ కుటుంబ సభ్యులు ప్రతి ఏటా స్వామివారికి తలంబ్రాలు సమర్పిస్తున్న విషయం తెలిసిందే. తలంబ్రాల తయారీ నిమిత్తం వరిని పండించడానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వరి నాట్లు వేశారు. పంట పూర్తయిన తర్వాత ముక్కోటి ఏకాదశి నాటికి సదరు ధాన్యపు గింజలను పాలతో శుద్ధిచేసి, గోటితో ఒలుస్తారు. శ్రీరామనవమి నవమి పర్వదినం నాడు రామతీర్థంలో నిర్వహించే సీతారాముల కల్యాణానికి సదరు తలంబ్రాలను వినియోగిస్తారు. రామతీర్థంతో పాటు భద్రాచలంలో నిర్వహించే కల్యాణానికి కూడా ఆ తలంబ్రాలు అందజేస్తారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం, పార్వతీపురు మన్య జిల్లా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంమైంది.విజయనగరం జిల్లా వారికిటీటీడీసీ లో, మన్యం జిల్లా కార్యదర్శులకు హాస్టల్ లోశిక్షణ నందిస్తారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషతు ముఖ్య కార్యనిర్వహన అధికారి కె రాజకుమార్ గ ప్రారంభించరు, ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంచాయతీ కార్యదర్శుల పరిపాలన సామర్థ్యాలను పెంపొందించదం కోసం ఈ శిక్షణ కార్యక్రమం కి రూప కల్పన చేసారున్నారు. ఈ శిక్షణ లో భాగం గా పంచాయతీ రాజ్ చట్టం , గ్రామ పంచాయతీ పరిపాలన వ్యవహారాల తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. విజయనగరం జిల్లా లోని 27 మండలంలోని 150 పంచాయతీ కార్యదర్శులకు మొదటి విడతలో 3 తరగతి గదుల్లో పార్వతీపురం మన్యం జిల్లా లోని 15 మండలంలోని 98 పంచాయతీ కార్యదర్శులకు 2 తరగతి గదుల్లో 50 మంది చపున్న విభావించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలలో విజయనగరం జిల్లా శిక్షణ కార్యక్రమాల ఇంచార్జ్ ఏ. దేముడు , పార్వతీపురం మన్యం జిల్లా శిక్షణ కార్యక్రమాల ఇంచార్జ్ ఈ. జయరామలక్ష్మి , మాస్టర్ ట్రైనర్లు వెంకటరమణ , తిరుపతి నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధ్యం

జిల్లా శిక్షణా కేంద్రం ఏడీఏ చంద్రశేఖర్‌బాబు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ పథకం జిల్లా శిక్షణా కేంద్రం ఏడీఏ పి.చంద్రశేఖర్ బాబు అన్నారు. మండలంలోని సంతగయిరమ్మపేట గ్రామంలో జిల్లా శిక్షణా కేంద్రం ఏడీఏ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో భాగంగా వరిలో కలుపు నివారణ, ఎరువుల యాజమాన్యం మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు గురించి రైతులకు వివరించారు. అలాగే సూడోమోనస్ మందును ఉచితంగా పంపిణీ చేశారు. సీడ్ విలేజ్ ప్రోగ్రాంలో భాగంగా రైతులకు విత్తనాలు సొంతంగా తయారు చేసుకొనే పద్ధతులపై అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రవీంద్ర, సర్పంచ్ జి. కళావతి, వీఏఏ ఎల్. రవి, భాస్కర్, విషీక్, శ్రీకాంత్, జెడ్పిఎన్ఎఫ్ ఈశ్వరమ్మ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

సూరత్ పర్యటనలో డీసీసీబీ చైర్మన్ బోర్డు మెంబర్లు

స్థానిక డీసీసీబీ, పిఏసిఎస్ బ్యాంకుల పరిశీలన

విశాలాంధ్ర - వేపాడ : గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ సిటీ పరిధిలో డీసీసీబీ, పిఏసిఎస్ బ్యాంకుల అభివృద్ధి అందిస్తున్న సేవలపై అధ్యయనం చేసేందుకు గాను డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడుతో పాటు బోర్డు మెంబర్లు సూరత్ లో 5 రోజుల పాటు పర్యటించనున్నారు. అక్కడి డీసీసీబీ అధికారులతో సమావేశాలు నిర్వహించి డీసీసీబీల పని తీరు, పిఏసిఎస్ బ్యాంకుల ద్వారా అక్కడి రైతులకు అందుతున్న సేవలు పొందుతున్న లబ్ధి, అభివృద్ధికి వేయాల్సిన బాటలపై పరిశీలన జరిపారు. అలాగే 5 రోజులపాటు నిర్వహించిన సమావేశాలలో పాల్గొని లోతుగా అధ్యయనం చేసారు. ఏపీలోని డీసీసీబీలు అందిస్తున్న రుణాలు రైతులు పొందుతున్న లబ్ధిపై అక్కడి అధికారులకు వివరించారు. ఈ సమావేశంలలో డీసీసీబీ చైర్మన్ చినరామునాయుదును అక్కడి అధికారులు ఘనంగా సత్కరించారు.

యువత లక్ష్యంతో ముందుకెళ్లాలి

అంతర్జాతీయ అథ్లెటిక్ నాయుడుకి చిరుసత్కారం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రతి ఒకరు లక్ష్యం పెట్టుకొని ముందుకెళ్లినపుడే విజయాలను సాధించగలరని 42 డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి పిలుపునిచ్చారు. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 19 నుంచి 26వ తేది వరకు శ్రీలంకలోని రాజపక్షే స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పోల్ వాల్ట్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన ఎ.ఆర్.కానిస్టేబుల్ పున్నపురెడ్డి సన్యాసినాయుడుకి దండుమారమ్మ కాలనీవాసులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిన్నింటి సూర్యనారాయణ దంపతులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పట్టుదలతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన నాయుడు పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. అనంతరం సన్యాసినాయుడు మాట్లాడుతూ తాను పేద కుటుంబం నుంచి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు, పోల్ వాల్ట్ విభాగంలో తాను 15 ఏళ్లుగా రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్ గా గుర్తింపు సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాగా, యువతకు సరైన దిశానిర్దేశం చేయాలన్న ఉద్దేశ్యంతో తాను గత 15 ఏళ్లుగా యువతకు ఉచిత శిక్షణనివ్వడం కూడా తనకు సంతృప్తినిస్తుందన్నారు. అనంతరం ఆయనకు కార్పొరేటర్ పిన్నింటి కళావతి దంపతులు, కాలనీవాసుల చేతుల మీదుగా శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమ నిర్వాహకులు బి.రామకృష్ణ, గాంధీ, ఉపాధ్యాయులు అవతారం, వెంకునాయుడు, శశిభూషణరావు, ఎఎస్సై నలితం శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు గణేష్, రాము, మెహరాజ్ తదితరులు నాయుడు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంచాయతీ పాలక మండలి ఫిర్యాదుపై స్వప్నలోకం లేఔట్ వారు రోడ్డు ఏర్పాటుపై డీఎల్పీఓ విచారణ

లేఔటుకి రోడ్డు ఏర్పాటు తీర్మానంపై రికార్డులు తనిఖీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని ముసిడిపల్లి పంచాయతీ పరిధిలో స్వప్నలోకం లేఔటుకి వేసిన రోడ్డుపై తప్పుడు పత్రాలతో తీర్మానాలు సృష్టించి రోడ్డు వేశారని పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ సభ్యులు గతంలో జిల్లా కలెక్టరుకి చేసిన ఫిర్యాదుపై డీఎల్పీఓ మోహన్ రావు ముసిడిపల్లి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనిల్ ఆధ్వర్యంలో ఈ లేఔటుకి రోడ్డు ఏర్పాటుపై చేసిన ప్రతిపాదన రికార్డును పరిశీలించారు. అయితే తీర్మానం చేసిన రికార్డులు కనిపించక పోవడంతో డీఎల్పీఓ నోట్ చేసుకున్నారు. అనంతరం ఎంపీటీసీ సుధారాజు, గ్రామపెద్ద సోలుబొంగు కనకం. ఈ లేఔట్ రోడ్డుకు ప్రతిపాదన చేసిన సమయంలో పంచాయతీ కార్యదర్శిగా ఉన్న ఎస్.ఎస్. దేవుడును పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ లేఔటుకి వేసిన రోడ్డును స్థానిక పెద్దలతో కలిసి పరిశీలించారు. ఈ విచారణ కార్యక్రమంలో వీఆర్వో, వైస్ ఎంపీపీ సుధారాజు (ఎంపీటీసీ), వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు మాట్లాడుతూ - గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి కీ.శే.లు గిడుగు వెంకట రామమూర్తి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడని అన్నారు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు, బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది అయిన రామ్మూర్తి గారు శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. గిడుగు రామ్మూర్తి గారి ఉద్యమం వల్ల కొద్దిమందికి మాత్రమే పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. పండితులకే పరిమితమైన సాహిత్యసృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైందన్నారు. తెలుగు భాషోద్యమం కు గిడుగు రామ్మూర్తి గారు చేసిన కృషికిగను ఆయన జయంతి అయిన ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నామని సిఐ బి.వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వి.అశోక్ కుమార్, ఎస్.భాస్కర రావు, గణేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తెలుగు తల్లి చిత్ర పటానికి పోలీసు అధికారులు, సిబ్బంది పూలను సమర్పించి, గిడుగు వేంకట రామ్మూర్తి గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

నేర నిరూపణలో సాంకేతిక సహకారం తీసుకోవాలి

ఎస్పి ఎం.దీపిక



విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ ఎం .దీపిక, ఐపిఎస్ అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు., గత అర్ధ సం.లో నమోదై, దర్యాప్తులో ఉన్న తీవ్రమైన నేరాల కేసులను సమీక్షించి, నిందితులను శిక్షింపజేసేందుకు సేకరించిన ఆధారాలను టెక్నాలజీ సహాయంతో సాక్ష్యాలుగా మార్చాలని ఆమె సూచించారు. పోక్సో చట్టం, దిశా మొబైల్ యాప్ పట్ల విద్యార్థినులకు, మహిళలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు సందర్శించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు వాహన తనిఖీలు చేపట్టాలని, ఎం.వి.నిబంధనలు అతిక్రమించిన వారిపై చలానలు విధించాలని, బైకు, ఇండ్ల దొంగతనాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అదృశ్యం కేసుల్లో దర్యాప్తు చేసి, తప్పిపోయిన వారిని ట్రేస్ చెయ్యాలని అధికారులను ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎ.ఎస్.చక్రవర్తి, పి శ్రీధర్, ఆర్.శ్రీనివాసరావు, వీరంకుమార్, యూనివర్స్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, పలువురు సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎం కిసాన్ రైతుల వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఖరీఫ్ సీజన్ కి పెట్టుబడిసాయం క్రింద అందించే పిఎం కిసాన్ పథకం వర్తించేందుకు లబ్ధిదారుల ఖాతా నెంబరుకు ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాలు, ఇ - క్రాప్ నమోదు, పిఎం కిసాన్ పథకం వర్తింపు, జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రాధాన్యతా భవనాలు, రీ సర్వే, తదితర అంశాలపై మండల అధికారులతో మంగళ వారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భూమి వివరాలను వెబ్ ల్యాండ్ లో నమోదు అయినట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నమోదు కాని పక్షంలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందే అవకాశం లేదని, అర్హులైన ప్రతి ఒక్క రైతుకు పథకం వర్తించాలన్నారు. బలిజిపెట గ్రామంలో 1240 వరకు నమోదు జరగాల్సి ఉందని, ప్రత్యేక యాప్ లో ఆధార్ అనుసంధానం జరగాలన్నారు. మ్యూటేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో సుమారు లక్షకు పైగా పిఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారని వెల్లడించారు. మండల వ్యవసాయ అధికారులు వద్ద ఉన్న జాబితా ప్రకారం ఖాతా నెంబరులను గుర్తించి సెప్టెంబర్ 5లోగా పూర్తి స్థాయిలో యుద్ధప్రాతిపదికన నమోదు ప్రక్రియ జరగాలన్నారు. ఈ క్రాప్ నమోదు కు అవసరమైన గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకుల సహాయంతో రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతుల పంట వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా అజమాయిషీ నిర్వహించాలని సూచించారు. ఆధార్ అనుసంధానం చేయడం, భూముల వివరాలు సక్రమంగా లేకపోతే వాటిని ఫారం 8లో తీసుకుని సరిచేసి అనుసంధానం చేయడం, అనర్హులు ఉంటే గుర్తించడం ప్రక్రియలను స్పష్టంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణాల లక్ష్యం సాధించేందుకు ఇంటి పైకప్పు స్థాయి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో నిర్వహించనున్న ఏవెన్యు, బన్ద్ ప్లాంటేషన్ పూర్తి కి ఎం పి డి ఒ లు పూర్తి భాధ్యత వహించి శత శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబరు నెలాఖరు నాటికి రీ సర్వే చేసిన ప్రాంతాల్లో సర్వే రాళ్ళు పాతాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 83 వేలు పూర్తి చేశారని, ఇంకా 1.60 లక్షల రాళ్ళు పాతాలని ఆయన చెప్పారు.

ఓటరు పునశ్చరణ పక్కాగా జరగాలి:

ఓటరు పునశ్చరణ పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు , మృతి చెందిన ఓటర్లపై విచారణ పక్కాగా జరగాలని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారి శత శాతం విచారణ చేయాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో తప్పు ఒప్పులకు ఓటరు నమోదు అధికారి (ఇఆర్ ఓ)దే పూర్తి బాధ్యతని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అర్.గోవింద రావు, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు తమ్మినేని రమేష్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కే. రామచంద్ర రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎమ్.వి.జి.కృష్ణా జీ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్. ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా సర్వే, సెటిల్ మెంట్ అధికారి కే. రాజ్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి కె.సత్యనారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

తిరుపతిలో జరిగే సీపీఐ బహిరంగ సభను తరలిరండి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీవన్న

విశాలాంధ్ర - కురుపాం : సెప్టెంబరు 8న తిరుపతిలో జరిగే సీపీఐ బారీబహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న పిలుపునిచ్చారు, కురుపాంలో బహిరంగ సభ కరపత్రాలు విడుదల చేసి,అందరికీ వంచిపెడుతున్న కార్యక్రమంలో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై రాష్ట్రాన్ని కాపాడండి, దేశాన్ని రక్షించండి అనే కార్యక్రమంతో ఆగస్టు 17నుండి సెప్టెంబర్ 8 వరకు బస్సు యాత్ర జరుగుతుందని, ఈ బస్సు యాత్ర ముగింపు సందర్భంగా తిరుపతిలో సీపీఐ ఆధ్వర్యంలో బారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ సభకు మన మన్యం జిల్లా నుంచి అత్యధిక ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మాట్లాడుతూ ఈరోజు కేంద్ర లో బిజెపి అధికారం లోకి ఎనిమిది సంవత్సరాల కాలంలో నిరుద్యోగం సమస్యను పరిష్కరించడంలోనూ, విద్యుత్ చార్జీలు అదుపు చేయడంలోనూ ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు.

ఇలాంటి సందర్భంలో ఈరోజు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలో రోజురోజుకు పెంచుకుంటూ అధిక బారాలు మోపే పరిస్థితి ఉందని ఈ రోజు చూసుకుంటే గ్యాస్ రేటు ప్రధానమంత్రి గౌరవనీయులైన నరేంద్ర మోడీ గారు పదవి చేపట్టినప్పుడు 4 50 రూపాయిలు వుంటే ఇప్పుడు 1200 రూపాయిలు కు ధర పెరిగిందని, అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజు విపరీతంగా పెరిగాయని అలాగే పప్పు లు, కూరగాయలు, నూనెలు ధరలు విపరీతంగా పెంచుకుంటూ పోతూ ఉన్నారని దీనికి ప్రధాన కారణం నరేంద్ర మోడీ విధానాలనీ అన్నారు. ఇలాంటి సందర్భంలో సామాన్య ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు భారం పడే విధంగా. జీ. ఎస్. టి. వేసి అన్ని ధరలు పెంచారని అన్నారు. అలాగే 2014 లో ప్రతిపక్షంలో ఉండే సందర్భంలో అధికారం లోకి రాకముందు సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు నిరుద్యోగ యువతీ యువకులకు ఇస్తామన్న మోడీ చెప్పిన సందర్భంలో ఈరోజు 8 సంవత్సరాలైనా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. సరే కదా ఉన్న ఉద్యోగాలు కూడా రోజురోజుకు కుదించే పరిస్థితి ఉందని. ఇలాంటి పరిస్థితులలో ఈరోజు ప్రభుత్వ రంగ సంస్థలు అయినా బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి బ్యాంకులు రైల్వే విశాఖ స్టీల్ ప్లాంట్ వాడరేవులు వంటి సంస్థలను ప్రయివేటీకరణ చేసి కార్పొరేట్ పెట్టుబడి దారులకు కారుచౌకగా అమ్మే పరిస్థితిలో. ఇప్పుడు ఉన్న ఉద్యోగాలతో పాటు కొత్త ఉద్యోగాలు కూడా రాని పరిస్థితి ఉందని అలాగే దళితులకు గిరిజనులకు ఉన్న రిజర్వేషన్లు పూర్తిగా లేకుండా యువతి యువకులు రోడ్డు మీద వడే పరిస్థితి ఉందని ఇదే పరిస్థితిలో దేశంలో మతతత్వాన్ని రె చ్చగొడుతున్నారని చెప్పక తప్పదు ఎందువల్ల అంటే ఈరోజు చూసుకుంటే మణిపూర్ లో గిరిజన మహిళలు ను బట్టలు విప్పించి నగ్నంగా ఊరేగించి హత్యాచారం చేస్తే మోడీ, ప్రభుత్వం మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఇంతవరకు ఏ చర్యలు తీసుకోలేదని, అన్నారు. ఒక్క మణిపూర్ మాత్రమే కాకుండా బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు గిరిజనులు మైనార్టీలు పై దౌర్జన్యాలు రోజురోజుకు కొనసాగుతున్నాయి అని అన్నారు. ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు ప్రజలు ఉద్యమించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, మండంగి సుశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగమ్మపేట పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు రాజీనామా

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రంగంపేట సర్పంచ్ బొంగు భాస్కరరావు, ఉప సర్పంచ్ మరడ సత్యన్నారాయణలు తమ పదవులకు రాజీనామా చేసి,రాజీనామా పత్రాలను ఎంపిడిఓ ఎం ఎల్ ఎస్ ప్రసాద్ కు మంగళవారం అందజేసారు. తమ రాజీనామాలను ఆమోదించాలని వారు కోరారు. రంగమ్మపేట సర్పంచ్, ఉప సర్పంచ్లు సమర్పించిన రాజీనామ పత్రాలను జిల్లా గ్రామ పంచాయతీ అధికారికి పంపిస్తామని ఎంపిడిఓ ప్రసాద్ విలేకరులకు తెలిపారు. ఎన్నికల సమయంలో పెద్ద మనుష్యుల ఒప్పందం మేరకు సర్పంచ్, ఉప సర్పంచ్లు రాజీనామా చేసినట్లు తెలిసింది. ఇప్పటికే అంటిపేట సర్పంచ్ సిరికి మహేష్ 98డి. ఎస్సీకు ఎంపిక కావడంతో ఆయన ఆరునెలల క్రితం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

మాతృభాషను మనమే రక్షించుకోవాలి

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరక ముడిదాం మండలంలో గల సోమలింగా పురం పంచాయతీ గోవన్న వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా తెలుగు టీచర్ ఎం. సత్యారావు మాట్లాడుతూ, తెలుగు భాష కేవలం మాట్లాడడానికే తప్ప అవసరాలకు పనికి రాకుండా పోవడానికి మనం మన బాష పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణం అని,ప్రాచీనమైన తెలుగులో ఇతిహాసాలు పురాణాలు గ్రాంథిక భాషలో ఉండేవి.సామాన్యులకు తెలుగు భాష అర్థమయ్యే విధంగా విశేష కృషి చేసిన గిరుదు రామూర్తి గారు వ్యక్తి కావడం వలన ఆయన పేరు మీద తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం అనేది జరుగుతుందని చెప్పడం జరిగింది. సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మిస్ కాకుండా అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్పష్టం చేశారు. ఎస్.కోట మండలం, ఎస్.కోట-3 గ్రామ సచివాలయం పరిధిలో 253వ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలన, గత టీడీపీ పాలనలో వ్యత్యాసాలు వివరించారు. సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ప్రతి ఒక్క పౌరునికి నేరుగా చేర్చే లక్ష్యముతో ప్రారంభించామని, ఈ మహోన్నత కార్యక్రమంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గడపను సందర్శించడం ద్వారా ప్రజల సార్ధక బాధకాలు క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నామని ప్రజల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. యువతకు విద్య, ఉపాధి రంగంలో అవకాశాలు రావాలంటే మళ్ళీ జగనన్న అధికారంలోకి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు తైనాల విజయకుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, జామి మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరు జగన్నాథం, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, జేసీఎస్ ఇన్చార్జిలు, ఎడ్ల కిషోర్, బోజంకి శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, పోతనపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, బుగత వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు కడారి అప్పయ్య, వార్డు సభ్యులు బొబ్బిలి ఎర్నమ్మ, కొటాని ఈశ్వరి, గనివాడ శ్రీను, పాపారావు, మజ్జి శేఖర్, పాల్ కుమార్, పాల్ రాము, ఎస్ కోట తలారి అనంత, మామిడి శంకర్ (బుజ్జి),కడారి జయశంకర్, మోపాడ కోటి, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీబంగారమ్మతల్లి పండగ

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని శ్రీబంగారమ్మతల్లి పండగను ప్రజలు మంగళవారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని, విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారికి చల్లదనం నిమిత్తం ఈపండగను చేస్తున్నట్లుగా స్థానికులు తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నేపధ్యంలో బంధువులతో సందడి నెలకొంది. ఆడపిల్లలను పుట్టింటి పిలిచి అమ్మవారికి పసుపుకుంకులను సమర్పించడం జరిగింది. అమ్మవారికి గజమాలను పలువురు భక్తులు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి పండగ సందర్భంగా పసలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాలలో స్థానిక పెద్దలు బండారుపెదబాబు, వేసలపు ఆంజి, వరలక్ష్మి, చలుమూరి అర్జున, చలుమూరి జగన్, కొత్తలి అప్పడు తదితరులు పాల్గొన్నారు.

రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ప్రతి రైతు ఈనెల 15వ తేదీలోగా తాను వేసిన పంటలను రైతుభరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ కోరారు. నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లిలో రైతులకు ఆత్మ సౌజన్యంతో వరిపంట యాజమాన్యంపై మంగళవారం అవగాహన కల్పించారు. విత్తనం నుంచి విక్రయం వరకూ వివరించారు. సూడోమోనస్ తో విత్తనశుద్ధి చేయాలని సూచించారు. అధికంగా రసాయన ఎరువులు కూడదని వివరించారు. కార్యక్రమంలో ఎఇఓ నాగరాజు, విఎఎ శివ, ఐసిఆర్ పి గాయిత్రి పాల్గొన్నారు.

ఘనంగా అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక ఎన్సీఎస్ థియేటర్లో అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు జరిగాయి. మన్మధుడు చిత్రం రీ రిలిజ్ చెయ్యడం జరిగింది . అక్కినేని అభిమానులు ముందుగా థియేటర్ మేనేజర్ శ్రీనివాస్ కేకు కటింగ్ చేసి థియేటర్ స్టాఫ్ కి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది . అక్కినేని అభిమానులు థియేటర్ లో ఉన్న ప్రేక్షకులకి స్వీట్లు పంచి పెట్టారు ఈ సందర్భంగా అక్కినేని ఫాన్స్ కంటుభుక్త దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అక్క నేను జన్మదిన వేడుకలను ఎన్సిఎస్ థియేటర్లో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు 21 సంవత్సరం ముందు తీసిన మన్మధుడు సినిమాకి నేటికీ కూడా ఎంతో క్రేజీ ఉందన్నారు 64 సంవత్సరంలో కూడా అక్కినేని నాగార్జున మహిళలకు ఇష్టమయ్యే సినిమాలను తీస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో అక్కినేని అభిమానులు కట్టమూరి సుబ్రహ్మణ్యం, ధారవెంకట్, నాగేష్, క్రిష్ణ, కిరణ్, వివేక్, శ్రీనివాస్ బ్యాంక్, జగదీశ్, తదితరలు పాల్గొన్నారు.

మంత్రి రాజాను కలిసిన ఎపి టిడ్కో చైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర - బెలగాం : ఎపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రివర్యులు దాడిశెట్టి రాజాను కలసి ఫిబ్రవరి నెలలో తాను చేసిన విజ్ఞప్తికి మన్నించి అంతర్ రాష్ట్ర రోడ్డు అయిన సీతానగరం బ్రిడ్జి పాడైపోయిన కారణంగా దాని యొక్క నిర్మాణ పనుల పూర్తి చేసిన బివిఎస్ఆర్ కనస్ట్రక్షన్ సంస్థ పెండింగ్ నిధులను సైతం సుమారుగా 3.50 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్%ు%బి ఇంజినీరింగ్ అధికారులు బ్రిడ్జి నిర్మాణంలో పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించారని మిగిలిన పనులు పూర్తి చెయ్యాలని కోరగా ఇంజనీరింగ్ ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో తక్షణం స్పందిస్తున్న వారి సేవలను కొనియాడారు. ఇంకా మిగిలివున్న నిర్మాణ పనులను కూడా సత్వరమే పూర్తి చేసే విధంగా సహకరించాలని మంత్రి వర్యులను కోరారు. టిడ్కో హౌసింగ్ లో జమ్మాన చేస్తున్నట్టువంటి సేవలను మంత్రి దాడిశెట్టి రాజా కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి పంట సాగులో తెగుళ్లు నిర్మూలన యాజమాన్యం పద్ధతిపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - మెంటాడ : వరి పంట సాగులో ముందుగానే మేల్కొంటే వ్యవసాయ సాగులో నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే వరి పంట తెగుళ్ల నుంచి తప్పించగలమని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీమతి గోవిందమ్మ అన్నారు. మంగళవారం ఇద్దనవలస సర్పంచ్ రాయిపిల్లి రామారావు, వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి గోకిల్ కృష్ణ అధ్యక్షతన వరి పంట పై తెగులు యాజమాన్య పద్ధతులు గూర్చి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సౌజన్యంతో వరి వంట సాగులో సూడోమోనాస్ వినియోగించడం ద్వారా వరి పంట తెగుళ్ల నుండి కాపాడుకోగలమని ఆమె అన్నారు. నేటి వాతావరణానికి అనుకూలముగా ఏ పద్ధతులను పాటించాలని సూచనలు సలహాలు రైతులకు శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు వలస, మీసాల పేట, కొంపంగి, చల్లపేట రైతులు పాల్గొన్నారు.

పల్లపు దుంగాడ గ్రామంలో ఐఏఎస్ సభ్యులు పర్యటన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని దారపర్తి పంచాయతీ గిరిశిఖర గిరిజన గ్రామం పల్లపుదుంగాడలో ముస్సోరినిలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్ సభ్యులు పూజ మీనా, సొలయంకి నయన్, జయంతి లాల్, రాహుల్ శ్రీనివాస, నయన్ గౌతమ్, అంజనా కృష్ణ, ఈసంత్ సిన్హా తదితరుల బృందం పర్యటించింది. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం వైస్సార్ క్రాంతి పథం ఏపీఎం సురేష్ కుమార్ హాజరయి గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా సంఘం అంటే ఏమిటి? సంఘం యొక్క పొదుపు- అంతర్గత అప్పులు, బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి, ఎస్సీ, ఎస్టీ సభ్యుల రుణాలు, పీఎంఈజీపీ, పీఎంఎఫెమ్ఈ, వైస్సార్ ఆసరా, వైస్సార్ చేయూత, సున్నా వడ్డీ పథకం, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల పుస్తక నిర్వహణ, తోడు పథకం, మహిళా మార్ట్, డైరీ యూనిట్స్, జెండర్ వివిధ రకాల జీవనోపాదులు వంటి వివరాలను వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను వివరంగా చెప్పారు. ఈ గ్రామంలో ఒక సంఘ సమావేశం ఏ విధంగా నిర్వహించడం జరుగుతుందనే వివరాలను కూడా ఐఏఎస్ శిక్షణ పొందుతున్న సభ్యులు పరిశీలించడం జరిగింది. సంఘ సభ్యులతో వారి జీవన విధానం, చిన్నారుల విద్య, ప్రభుత్వం నుండి అందుతున్న సహకారం, సంక్షేమ పథకాలు తదితర విషయాలను ఐఏఎస్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ ఎర్రినాయుడు, వీఓఏ శ్రీలక్ష్మీ, సెక్రటరీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేంద్ర పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

విశాలాంధ్ర - మెంటాడ : ప్రజలకు ఉచితంగా అందవలసిన ఇసుక అక్రమంగా తరలి పోతుందని సామాన్యులకు ఇసుక దొరకకుండా అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని సహజ వనరులు ప్రజలకు అందని ద్రాక్షగా సంభవించిందని వాటిని అరికట్టుటకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చలుమూరి వెంకటరావు ఆధ్వర్యంలో ఇసుక రిచ్ ల వద్ద నిరసన దీక్ష చేపట్టి అనంతరం అక్రమ ఇసుక రవాణా ఆపాలంటూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, మండల టిడిపి అధికార ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి రాజగోపాల్, కార్యదర్శి సిరిపురపు గురునాయుడు, సాలూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఎంపీటీసీ రెడ్డి నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ పథకాలపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - రేగిడి : తెలుగుదేశం పార్టీ అందించనున్న బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలపై గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించాలని మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు టిడిపి శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. మంగళవారం రేగిడి స్వగ్రామంలో వంగర, సంతకవిటి, రేగిడి ఆమదాలవలస మండలాల టిడిపి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఓటర్ జాబితా సవరణలో అందరి సహకారం అవసరం

విశాలాంధ్ర - గజపతినగరం : ఓటర్ జాబితా సవరణలో అందరి సహకారం అవసరమని ఈ ఆర్ వో వెంకటేశ్వరరావు అన్నారు మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తనకు అందరు సహకారం ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మరడాన అరుణ కుమారి ఎన్నికల ఉప తాసిల్దార్ సతీష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం పరిధిలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయక్రీడా, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు సత్యా డిగ్రీ కళాశాల తెలుగు ఆచార్యులు మామిడి వెంకట కృష్ణ మూర్తి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలుగు వ్యవహారిక భాషను ప్రాచర్యంలోనికి తీసుకు రావడానికి గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని ప్రతి ఒక్కరూ తెలుగు భాషలో తీయదనాన్ని ఆస్వాదించాలని, తెలుగు భాషను పరిరక్షించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలప్రాముఖ్యత, తెలుగు భాష విశిష్టత అనే అంశాల పైన వక్తృత్వ పోటీలు, కబడ్డీ, క్రికెట్, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను బహు కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి. శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. వి.సాయిదేవమణి, కెప్టెన్ సత్యవేణి, సూరపు నాయుడు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాం : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పట్నంలో ఎంపీయూపి స్కూల్ లోచ మంగళ వారం తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజాం రచయితల వేదిక నిర్వాహకులు గార రంగనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ విజయలక్ష్మి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రచయితలు వేదిక నిర్వాహకులు గార రంగనాథం మాట్లాడుతూ భాషాశాస్త్రవేత్త, పరిశోధకుడు, గ్రంధపరిష్కర్త, శాసనపరిష్కర్త , పత్రికా రచయిత, ప్రజాస్వామ్యవాది, మానవ తావాది గిడుగు వేంకట రామమూర్తి పంతులు అన్నారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవ%శీ%గా జరుపుకోవడం ముదావాహం అన్నారు. గిడుగు వీర్రాజు, వెంగమాంబ పుణ్య దంపతులకు 1863 ఆగస్టు 29న జన్మించారని ఆయన చెప్పారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోనికి తీసుకు వచ్చిన మహనీయుడు అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని ప్రశంసించారు. గిడుగు ఉద్యమంవల్ల కొద్దిమందికి పరిమితమైన చదువు వ్యవహారిక భాషలోనికి సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెడ్ క్రాస్ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, వ్యక్తిగత వికాస నిపుణులు బూరడ శివకృష్ణ , కోవిడ్ 19 రిలీఫ్ టీం సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వరయాదవ్, దామెర రాజా, ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు, ఎస్ రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

వంగర : తెలుగు భాష మన మాతృభాషగా వంగర హైస్కూల్ హెడ్ మాస్టర్ ముద్దాడ రమణమ్మ ఆ ధ్వర్యం లో మనకు మన తెలుగు భాష మాతృ భాషను పాఠశాలల్లోనూ సజీవంగా ఉంచేందుకు ప్రయత్నాలు ప్రభుత్వాలు కొనసాగిస్తోందని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. మంగళవారంనాడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తో తెలుగు భాష ప్రాముఖ్యత పై పలు నినాదాలు తో ర్యాలీ చేస్తూ, తేనె వంటి భాష తెలుగు భాష, దేశభాషలందు తెలుగు లెస్సా, అన్ని భాషల కన్నా తెలుగు భాష మిన్న, అంటూ నినాదాలు చేశారు. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాలు తెలుగు భాష కనుమరుగు కాకుండా ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులుతో వంగర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ లు జయకృష్ణ సత్తిబాబు బలరాం కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమన, సుమతీ శతకాలు వంటి పద్యాలు, కవితలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, నృత్య పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు భాషపై మమకారం పెంచే ఈ కార్యక్రమంలో వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ లు జయకృష్ణ సత్తిబాబు బలరాం కవిత తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : స్థానిక చర్చి సెంటర్లో చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవ సంబరాలు అంబరాన్ని తాకేలా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆగస్టు 29న తెలుగు భాషా పితామహుడు, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మరియు క్రీడాజ్యోతి ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా తెలుగు మరియు క్రీడ దినోత్సవ సంబరాలు ఒకే రోజున నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అందరూ కూడా తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వస్త్రధారణతో పాటు, తెలుగింటి వంటకాలు ప్రదర్శన, మరియు సాంస్కృతికపరమైన వివిధ కార్యకలాపాలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ , పాఠశాల డీన్ దుర్గాప్రసాద్ , అసిస్టెంట్ డీన్ పాదాల నాయుడు , సి ఇన్చార్జ్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొని మన సంస్కృతిని మరొక్కసారి కనుల ముందు సాక్షాత్కరింప చేశారు. రీజనల్ ఇంచార్జ్ శ్రీనివాసరావు కోఆర్డినేటర్ బాలరాజు , ఏజీఎం సురేష్ అందరికీ తెలుగు భాష మరియు క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

సీతానగరం : మండలంలోని మంగళ వారం తెలుగు భాషాదినోత్సవం, క్రీడా దినోత్సవ కార్యక్రమాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగ జరిపారు. గిడుగు వెంకటరామూర్తి పంతులు జయంతితో జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా క్రీడాకారుడు ధ్యానచంద్ జయంతి వేడుకలను నిర్వహించారు. నిడగల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో హెచ్ ఎం మరడ. శివున్నాయుడు మాట్లాడుతూ తెలుఉగు భాషను కాపాడుకోవడం మనందరి బాధ్యతని విద్యార్థులకు తెలియజేసారు. వ్యాసరచన ,వక్తృత్వ పోటీలునిర్వహించి ,గెలుపొందిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు తెలుగుఉపాధ్యాయులు బీ రమేష్ లు బహుమతులు ప్రధానం చేశారు. గెడ్డలుప్పి కూడలిలో ఉన్న కృషి విద్యానికేతన్ లో ఘనంగా నిర్వహించారు.కరెస్పాండెంటు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు తెలుగు భాషా దినోత్సవం గూర్చి, జాతీయ క్రీడా దినోత్సవ ఆవశ్యకతను వివరించారు.పిల్లలు తెలుగుకు సంబందించిన సామెతలు, జాతీయాలు, నృత్యం, పలుకార్యక్రమాలను చేపట్టారు.

బెలగాం : వాడుక భాష అమలు కోసం గిడుగు రామ్మూర్తి చేసిన కృషి వల్లనే ఈరోజు అన్ని వర్గాలవారికీ చదువు అందుబాటులోకి వచ్చిందని పార్వతీపురం మండలం కొంకడివరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పక్కి రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్య పఠన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు పి. వెంకటనాయుడు, సిహెచ్ గాయత్రీరావు, ఎం. లక్షుంనాయుడు పాల్గొని ప్రసంగించారు.

బెలగాం : ప్రగతికి మారుపేరు, సస్యశ్యామలమైన పార్వతీపురం మన్యం జిల్లాలో గల శ్రీ చైతన్య పాఠశాలలో మాతృభాషాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జగదీష్ తెలుగు భాషా గొప్పతనాన్ని గురించి చెప్పి తన యొక్క మాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల యొక్క వేషధారణలు, గాన, నృత్యాలు ఎంతగానో కొనియాడాయి. ఈ కార్యక్రమాన్ని మరింతగా పాఠశాల డీన్ పి సుదర్శన, సిబ్యాచ్ ఇంచార్జి ఎం. రవికుమార్, ప్రైమరీ ఇన్చార్ సంధ్యా, ప్రీప్రైమర్ మేడమ్ లత, పాఠశాల కార్యనిర్వాహకులు పి. రామకృష్ణ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



బెలగాం : తెలుగు నేలపై వాడుక భాష అమలు కోసం జీవితాంతం కృషిచేసిన గిడుగు రామమూర్తి తెలుగు జాతి వున్నంత కాలం ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతారని తెలుగు ఉపాధ్యాయులు పి. దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక వేదాంత జూనియర్ కళాశాలలో స్నేహ కళాసాహితి నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గంటేడ చిన్నంనాయుడు మాట్లాడుతూ సవర భాష మాట్లాడే గిరిజనుల విద్యాభివృద్ధి కోసం సవర లిపిని రూపొందించడమే కాకుండా సవర ఆంగ్ల నిఘంటువును రూపొందించారన్నారు. పట్టణానికి చెందిన అనేకమంది రచయితలు, కవులు, భాషాభిమానులు హాజరయిన ఈ సమావేశంలో స్నేహకళా సాహితి వ్యవస్థాపకులు గంటేడ గౌరునాయుడు, దొడ్లంకి గణపతిరావు, అధ్యక్షులు మల్లిపురం జగదీశ్, చందనపల్లి గోపాలరావు, డాక్టర్ పిజె నాయుడు, గంటేడ సోమేశ్వరరావు, పక్కి రవీంద్రనాథ్, కాకిముక్కల నాగు, బి. మోహన్ దాస్. సిహెచ్ పారినాయుడు, గడగమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కురుపాం : తెలుగు భాషా దినోత్సవం ను కురుపాం లో పలు పాఠశాలలు లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు తెలుగు ప్రాముఖ్యత తెలిపేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,ఎపిమోడల్ స్కూల్ ,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు సాంప్రదాయ వేషదారణులందరినీ ఆకట్టుకున్నాయి.

మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం లోమునక్కాయ వలస ఆదర్శ

పాఠశాలలు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష గొప్పతనం గురించి ప్రధాన అధ్యాపకులు ఎన్ స్వర్ణలత ప్రసంగించారు. తదుపరి తెలుగు అధ్యాపకులు జే పార్వతి మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాష కు చేసిన కృషి గురించి ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడాలని తెలుగు భాషను మనమే కాపాడాలని ప్రసంగించారు. వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్య పట్టణ పోటీలు వ్యాసరచన పోటీలు కవితలు కవులు సామెతలు పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు.

వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు . ఇందులో భాగంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు భాష(మాతృభాష)యొక్క గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియ జేశారు. అలాగే విద్యార్థుల చే జానపద కళా రూపాలైన జానపద నృత్యం, ఎరుకల సోది, కార్యక్రమాలు ప్రదర్శించి విద్యార్థులను ఆరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : వ్యావహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతి ఉత్సవాలను డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. గిడుగు వారి గొప్పతనం గురించి, వారు తెలుగు భాషకు చేసిన సేవల గురించి ఉపాధ్యాయులు నాటకం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ పాల్గొన్నారు.